# వెంకటేశంతో ఒకరోజు

వచ్చినపని పూర్తయింది. పూర్తయింది కనుక యీరోజు కాకపోతే రేపు వెళ్ళొచ్చు. ఈసారైనా వెంకటేశాన్ని చూసి పోదామనుకొని టైమ్ చూశాను. తొమ్మిదయింది. ఈపాటికి ఆఫీసుకి వస్తే రానేవచ్చు. లేకపోతే ఓగంటా, రెండు గంటలు అక్కడే కూర్చుంటే వాడేవస్తాడు అనుకొని యింటికిపోదామని బస్సుస్టాండుకి వచ్చినవాడినల్లా తాలూకాఫీసుకి దారి తీశాను.

వెంకటేశాన్ని చూసి చాలకాలమైంది. వాడికి ఉద్యోగం వచ్చినతర్వాత మూడు నాలుగేళ్ళు ఎక్కడెక్కడో దూరంగా వుండడంవల్ల కలుసుకోడానికి వీలులేకపోయింది. రెండేళ్ళక్రితం యీ వూరు తాలూకాఫీసుకి బదిలీఅయినట్టు వాళ్లనాన్న చెప్పగా విన్నాను. అప్పటినుంచీ కలుసుకోవాలని వున్నా, ఇంతదూరమూ ఇదివరకు ఎన్నిసార్లు వచ్చినా ఎప్పటికప్పుడే ఏవేవో జరూరుపనులవల్ల వీలుపడిందికాదు. బాల్యంనుంచీ కలిసి చదువుకొన్నాం. బి. య్యే చదువుతూ నేను మానేశాను. వాడు పేసయ్యాడు. అప్పటినుంచీ ఉద్యోగప్రయత్నంలోపడ్డాడు. ప్రయత్నాల్లో వుండగానే పెళ్ళయింది. ఓకూతురు కూడా పుట్టింది. ఆ తరువాత ఉద్యోగం వచ్చింది. అంతే. మళ్ళీ కలుసుకొనే అవకాశమే కలగలేదు. ఇప్పుడెలా వున్నాడో అనుకొంటూ నడుస్తున్నాను. ట్రెజరీపనిమీద మావాడు యీ ఆఫీసుకు రాకపూర్వం రెండు మూడు దఫాలు వెళ్లివుండడంవల్ల ఆఫీసు ఉనికిని గురించి ఎవరినీ అడగవలసిన అవసరం లేకపోయింది. పదినిముషాలలా నడిచి ఆఫీసు చేరుకొన్నాను.

* * *

అప్పటికప్పుడే ఆఫీసు ఆవరణలో చాల సందడిగా వుంది. ఆఫీసు కెదురుగావున్న గంగరావిచెట్టుదగ్గర పది పదిహేనుమంది రైతులు గుమిగూడి వున్నారు. వారిలో కోరమీసాలవాళ్ళు కొందరు, శిగలు చుట్టిన వాళ్ళుకొందరు, మహారాజులలా తలపాగాలు కట్టినవాళ్లు, నోట్లో అడుగు పొడుగున పెట్టిన పొగాకుచుట్టను తిప్పుతున్నవాళ్ళు, నానా కర్రలు, కిర్రుచెప్పులు ధరించినవారున్నారు. ఎవరెంత ఠీవిగా దర్పంగావున్నా అమాయకంగా ముఖాలుపెట్టి ఆ చెట్టుకింద చేర్లబడిన గుమాస్తాతో ఏదో రాయించుకొంటున్నారు. ఆచేతిలో రెండు, యీచేతిలో రెండు సోడాకాయలు పట్టుకొని 'సోడా, సోడా' అని ఓ పదేళ్ల కుర్రాడు వాళ్ళచుట్టూ తిరుగుతున్నాడు. 'పుణుకులు, జంతికలు' అంటూ భుజంమీద పెట్టిన జంగిడీమీద వాలుతున్న ఈగలు మొదలైనవాటిని ఎడంచేత్తో పట్టుకొన్న చిన్నకర్రపుల్లతో అదలిస్తూ కేకలేస్తున్నాడు ఓతాత. ఆ చెట్టుకు పదిగజాల దూరంలోవున్న వేపచెట్టుదగ్గర నుంచున్న ప్లీడరు ముక్కుచివరికి వచ్చేస్తున్న కళ్లద్దాలపైనుంచి గుంపుకేసి చూస్తూ ఏచట్టాల గురించో రూల్సుగురించో చుట్టూనిలబడి వున్న నలుగురైదుగురితో ధాటిగా కబుర్లు చెబుతున్నాడు. అక్కడే తాలూకాఫీసుకి చేర్చివున్న మాజిస్ట్రేటు కోర్టుముందు యిద్దరు కానిస్టేబుల్సు నలుగురైదుగురు ముద్దాయిల్ని కొన్నికుండలు, సీసాలు వగైరాలతో సహా హాజరుచేశారు. వాళ్ళనిచూస్తూ 'టీ సార్,

శ్రీమన్నారాయణ

టీ' అంటున్నాడు అప్పుడే కావిడి దింపిన టీ ఆసామీ. అలా చూస్తూ ఆఫీసు వరండా ఎక్కాను. తాసిల్దారు వారి గదిముందొకబండి ఆగివుంది. లోపలినుంచి ఆయనేదో చెపుతుంటే, 'అయ్యా! అయ్యా!' అంటూ ఆలకిస్తున్నాడు డవాలు వేసుకొన్న బంట్రోతు. పది పన్నెండు మంది – మునసబుకరణాల మల్లే వున్నారు – ట్రెజరీచుట్టూ తప్పుచేసిన వాళ్లు తప్పించుకు తిరుగుతున్నట్టు తిరుగుతున్నారు. అప్పటికప్పుడే ఆఫీసంతా స్టార్టుచేసిన మిల్లులా పనిచేస్తోంది. లోపల హాల్లో గుమాస్తాలంతా ఎవరిసీట్లలోవాళ్లు కూర్చొని రాసుకొంటున్నారు. జవానులు హడావిడిగ తిరుగుతున్నారు.

కోటు సర్దుకొంటూ గదిల్లోంచి బయటికి వచ్చి వరండాలో నిలబడి హెడ్‌గుమాస్తా నుద్దేశించి అనుకొంటూ, "నే వెడుతున్నానయ్యా, సాయంత్రానికల్లా వచ్చేస్తాను," అని చెప్పి డఫేదారుకేసి తిరిగి "బంట్రోతు లెవరూ సరిగా పనిచేయడంలేదు. ఆ రికార్డు రూమ్‌చుట్టూ గడ్డి బాగా పెరిగిపోయింది. పీకించేయ్," అని చెప్పి తాసిల్దారుగారు బండి ఎక్కేంతలో రివ్వున వచ్చిపడ్డాడు సైకిల్‌మీద పోస్టల్ కుర్రాడు. "మళ్ళీ ఏదోవచ్చింది. టెలిగ్రాం రాని రోజంటూ లేదు. ఏదోయ్, యిలా యియ్యి," అని కళ్ళజోడు పెట్టుకొంటూ అందుకొని, చదివి జేబులో పెన్‌తీసి ఏదోరాసి 'ఎ. ఫోర్' అని కేకవేయడంతో 'ఎ. ఫోర్ గారు' అని ఒకడు, 'వెంకటేశంగారు' అని నలుగురైదుగురు బంట్రోతులు ఒక్కసారిగా పిలవడంతో ఆ గుమాస్తా ఎవరో గుడ్లుతేలవేసి రాస్తూవున్న, పెన్ను పట్టుకొన్నది పట్టుకొన్నట్టుగానే యివతలికొచ్చాడు. 'వెంకటేశం' అనగానే మా వెంకటేశంకాదు గదా అనుకొంటూ సరిగ్గా చూడ్డానికని కొంచెం ముందుకువచ్చి మావాడు కాదని నిశ్చయించుకొన్నాను.

"ఏమోయ్! ఆ డి. సి. బి. స్టేటుమెంటు గురించి టెలిగ్రాం వచ్చింది."

"అదే, తయారుచేస్తున్నానండి."

"ఏం తయారుచేస్తున్నావో, ఏమో! టెలిగ్రాం వస్తేనేకాని యీ ఆఫీసునుంచి ఒక్కటే వెళ్ళదు. మీకు చెప్పలేక నేను ఛస్తున్నాను. నాలుగింటికి నే వచ్చేటప్పటికల్లా అది నా బల్లమీద వుండాలి. ఇలా అయితే లాభంలేదు" అని విసుక్కొంటూ బండి ఎక్కి "పోనీయవోయ్!" అన్నారాయన.

బండి వెళ్ళిపోయింది. ఆ వెంకటేశం తిన్నగా నాదగ్గరకు వచ్చి "ఎప్పుడొచ్చావురా?" అన్నాడు.

నేను విస్తుపోయి వాణ్ణొకసారి నఖశిఖపర్యంతం పరిశీలించాను. మధ్య పాపిడితీసి పోగ్గాపైకి దువ్వేవాడు. కాని ఎప్పుడూ యిలా అంటాకులా వేలబడడం నేను చూడలేదు. అంతంత బుగ్గలుండేవి. ఇప్పుడిలా చప్పిదవళ్ళయా యేమిటి? అంత లావుగా వుండకపోయినా మనిషి బలంగావుండేవాడు. ఇలా పలాకులా ఉన్నాడేమిటి? ఈ వేషమేమిటి? ఆ కాలర లా మడతలు పడడమేమిటి? టకప్ చేసి బకిల్సుపెట్టి దానిపై బెల్టుపెట్టి—ఆపోకంతా ఏమైపోయింది? బకిల్సుకు బదులుగా ఒకదానిలో ఒకటిపెట్టి బిగించాడేమిటి? పేంటుకుడితలోకటివుండి యింకొకటి ఊడిపోయి ఉన్నాయేమిటి? కాబూల్ కాండల్సుచెలులలా అణగలొక్కాడేం? చొక్కాచేతుల్లో ఒకటి మోచేతి వరకూ పైకి లాగేసి రెండోది అలా వేలాడ తీశాడేం? వీడసలు మా వెంకటేశం అవునా? కాదా? అని నిర్ఘాంతపోయి చూస్తుంటే—

# ★ వెంకటేశంతో ఒకరోజు ★

"అలా చూస్తావేరా? నేను! వెంకటేశాన్ని" అన్నాడు.

"అయితే యిలా చిక్కిపోయావేరా? జబ్బుపడ్డావా?" అన్నాను. "జబ్బేమీ పడలేదురా, లోపలికి రా," అని తీసుకెళ్ళి వాడి పేటుపక్క కుర్చీలో కూర్చోబెట్టాడు.

"అయితే ఏజబ్బూ చేయకుండా ఎందుకిలా చిక్కిపోయావు?" అన్నాను.

"ఏం చెప్పమంటావురా? పని తినేస్తోంది!" అనేసి "దానికేంగాని ఎంతసేపయింది నువ్వొచ్చి" అన్నాడు.

"యిప్పుడే," అన్నాను.

అయితే యింటికెళ్ళి స్నానంచేసి, భోజనం చెయ్యి. నేనొచ్చిన తర్వాత మాట్లాడుకుందాం అన్ని విషయాలూ" అని ప్రక్క గుమాస్తాతో 'మీరు ఇంటికి వెడుతున్నారు కాబోలు, మా వాణ్ణి కూడా తీసుకువెళ్ళండి,' అనేసి చేటంత పుస్తకం తీసి ఏదో లెక్క పెట్టుకుంటూన్నాడు.

పని తొందరలో వున్న వాణ్ణి ఇక అక్కడ మాట్లాడించడం మంచిది కాదని కాని ఆయనవెంట బయలుదేరాను.

పొట్టిగా వున్నా డాయన. నెత్తిమీద వెంట్రుకలు చాలామట్టుకు ఊడిపోయాయి. నలభై యేళ్ళుంటాయి. కాని చురుగ్గా పెద్ద పెద్ద అంగలు వేస్తూ నడుస్తున్నాడు. ఆయన కంటే పొడుగ్గానూ వుండి కుర్రపిడుగనయిన నేను నడవలేక పోవడం చూసిటనే అభిమానపడి కార్డి చేస్తూ జోరుగా నడిచాను. కానీ లాభం లేకపోయింది. మాటల్లో పెడితే కాస్త మెల్లిగా నడుస్తాడేమోనని 'మీరున్న ఇంటికి దగ్గరలోనే మా వాడు కూడా వుంటున్నాడాండీ?' అన్నాను.

'దగ్గరలో ఏమిటి? ఇద్దరం కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నాము' అన్నాడే కాని స్పీడు తగ్గిస్తేనా?

'ఓహో! పెద్ద ఇల్లు కాబోలు' అన్నాను మళ్ళీ.

'ఏం పెద్దదండీ, చిన్నదే. అద్దెకూడా ఎక్కువే. ఇద్దరం కలిసి పాతిక రూపాయ లిస్తున్నాం. ఈ ఊళ్ళో యిదే కాస్త అద్దె తక్కువైందండీ, ఆఫీసుకు దగ్గరైందీనూ,' అన్నాడు. ఇక నే నేమీ మాటాడలేదు. ఒగర్పు వచ్చేసింది.



లాస్యవిలాసము

—చిత్రకారుడు: కాళ్లకూరి తిరుమలరావు, బెంజికో: ప్రదాసు]

ఇల్లుకూడా వచ్చేసింది. ప్రహరీగోడ వుం డడం వున్నదికాని లేనట్టే లెక్క. అయన తలుపు తోసేటప్పటికి గుమ్మానికి వదల ఇవ తల వున్న బురదగుంటల్లో పడుకొన్న పం దులు చెదిరిపోయాయి.

వాకిట్లోకి వెళ్ళగానే 'అరుణా! మీ ఇం టికి చుట్టాలొచ్చారు,' అని చెప్పి ఆయన తన వాటాలోకి వెళ్ళిపోయాడు.

వీళ్లు మా వూరు విడిచి వెళ్ళేటప్పటికి అరుణ చాలా చిన్నది. నేనేం తెలుసు? నాకేసి అదోలా చూసి వాళ్ళమ్మతో చెప్ప డానికి లోపలికి వెళ్ళిపోయింది. వాకిట్లో నిలబడి యింటికేసి చూశాను. 'నలభై ఏళ్లుం టాయి' అనుకొన్నాను. పెంకులు తిరగే యించి కనీసం అయిదేళ్ళయినా అయి వుం టుందని నిశ్చయించుకొన్నాను.

'అన్నయ్యగారా! రండి, రండి! ఉం డండి, నీళ్ళు తెస్తా'నని నవ్వుతూ లోపలికి వెళ్ళిపోయిందిసుభద్ర. చాలా కలుపుగోలుది. పెళ్ళయిన తర్వాత రెండేళ్ళు అత్తవారింట్లోనే కాపరం చేయ డంవల్ల, మా యిల్లూ, వాళ్ళిల్లూ ఒకే వీధిలో ఒకదానిపక్క ఒకటి వుండడంవల్ల ఆ యింటి ఆడవాళ్లు, మా యింటి ఆడవాళ్లు అస్తమానూ వస్తూపోతూ వుండడంవల్ల ఎరమరికలు లేవు.

కాళ్లుకడుక్కొని లోపలికి వెళ్ళాను. మూడు చిన్నగదులు ఒకదాని తర్వాత ఒకటి వరసగా వున్నాయి. డిపోటా ఇస్పంత వాటా అది.

'ఇదే రావడమా? ఇల్లెలా తెలిసిందయ్యా?' అంది.

'ఆఫీసునుంచే వస్తున్నా'నన్నాను.

'స్నానం చేద్దురుగాని' అని తొమ్మిదినెల్ల బిడ్డని ఉయ్యాల తొట్టిలో వేసి సబ్బిళ్లు పెట్టె నాతిదగ్గర పెట్టడానికి వెళ్ళింది.

స్నానంచేసి భోజనం దగ్గర కూర్చు న్నాను. సుభద్రవంటింట్లోనుంచి వాళ్ల అత్తమామల క్షేమ సమాచారాల దగ్గరనుంచి మా ఆవిడ నీళ్ళోసుకుందా? లేదా అనే విషయం వరకూ అడిగి తెలుసుకొంది. మాలాంటి గుమాస్తాలు యింతకంటే మంచి భోజనం పెట్టలేమంది.

'భోజనానికేం? చారూ, కూరా, మజ్జిగా' అన్నాను.

'ఏం మజ్జిగ, వట్టి నీళ్ళేగా! ఈ వూళ్ళో మంచి మజ్జిగకూడా దొరకదు. బజారుకూడా దూరం. పాపం! పక్కవాటాలో వాళ్ల పిల్లలే తెచ్చి పెడుతుంటారన్నీను,' అంది.

భోజనంచేసి పడకకుర్చీలో పడు కొన్నాను. 'ఆ మధ్య మామగారికి జబ్బు చేసిందని ఉత్తరం రాశారు. సెలవు దొరికితే వెళ్ళి చూద్దామని అన్నారు. కాని తర్వాత కులాసాగానే వుందని ఉత్తరం వచ్చింది. అయినా నాకు ఒకసారివచ్చి అందరినీ చూడాలని వుంది. నేను లేకపోతే యిక్కడ యీయనకు కుదరదు. తెల్లవారేసరికి అన్ని పనులూ అయిపోవాలి,' అంటూ ఆమె ఏమే మిటో చెప్పుకుపోతున్న సమయంలో వెంక టేశం వచ్చాడు. వస్తూనే భోజనం పెట్ట మన్నాడు.

భోజనం చేస్తూనే అన్ని విషయాలూ మాట్లాడేడు. ఒకసారి వచ్చి అమ్మనీ, నాన్ననీ చూసిపోవాలనివున్నా పట్టుమని పదిరోజులు సెలవు దొరకదట. 'ఎంత కష్టంగా ఖర్చుపెట్టినా డబ్బు మిగలడం లేదురా, యింటికి పంపించడానికి' అన్నాడు.

భోజనం ముగించి కాఫీ ఫ్లాస్కు తీసు కొని 'ఆ సెటిల్మెంటు పూర్తయింది. కాని యింకోసారి చూడాలిరా, వెడు తున్నా' నన్నాడు. నేనూ వస్తానని వాడి కూడా బయలుదేరాను. వీడు మరీ తొందరగా నడవడం మొదలుపెట్టాడు. కొంతదూరం నడిచి నువ్వు నడుస్తూవుండు, నేను సిగరెట్లు కొనుక్కొని వస్తాలే' అని తప్పించు కొన్నాను.

ఆశ్చర్యం వేసింది. 'ఇలాటి తొందరలు ఎప్పుడూ వుంటాయా? ఈ కొత్తేనా? ఎప్పుడూ ఉండేటట్లయితే కష్టమే!' అను కొని తాపీగా సిగరెట్టు కాల్చుకొని వెళ్ళి వాడిపక్క కూర్చున్నాను. వాడు ఆ పెరు వంత పుస్తకంలోనూ మునిగితేలుతున్నాడు. ఆ హాల్లో ప్రతిఒక్కడూ తొందరలో ఉన్నట్టే వున్నారు. మూలగా వీరివాపక్క కూర్చునివున్న గుమాస్తా కనపడీ కనపడ కుండా వున్నాడు. ముందొకబల్ల, పక్క నొక బల్ల, బల్లనిండా కాగితాల కట్టలూ వున్నాయి. ఆయన సమాధిలో వున్న ట్టున్నాడు. అతడిపక్క గుమాస్తా కొంప మునిగిపోయినట్టు మొహంపెట్టి పోయిన ఏ కాగితం గురించో కాగితాలకట్టలు వెదుకు తున్నాడు. అతడి పక్క తను వంచిన తల ఎత్తకుండా కలాన్ని కాలికమైళ్ళ స్పీడుతో నడిపిస్తూ రాసుకొంటున్నాడు. తెలియకో, పొరపాటువల్లో చేసినతప్పుకు మరోగుమాస్తా హెడ్‌గుమాస్తాచేత చివాట్లు తింటున్నాడు. అతడి పక్క సీటులో నిలబడివున్న గుమాస్తా బంట్రోతు తెచ్చిన ఏదో కాగితంమీద నిలబడే ఏదోరాస్తున్నాడు.

ఎప్పటిపని అప్పుడు చేసుకొంటే యీ తొందరలేమీ వుండవుకదా, అనే అనుమానం తగిలీ తగలడంతోటే అడిగాను పైకి. మావాడేమీ మాట్లాడలేదు కాని పక్క కూర్చున్న గుమాస్తామాత్రం కళ్ళజోడు లోంచి ఒకసారీ, తీసేసి ఒకసారీ ఏదెప్పుడు ఆఫీసుమొహం ఎరగనట్టున్నా డన్నట్టుగా చూశాడు.

'వీడు తెలియదు లేరా' అన్నాడు మా వాడు కలగజేసుకొని.

'తెలిసేదేముంది? వచ్చిన ప్రతికాగితా నికీ ఏదో రాసిపారేస్తే సరిపోదా' అన్నా.

'ఆ!' అని జేబులోంచి పొడుం డబ్బీ తీసి ఒకపట్టుపట్టి 'ఎంత తేలిగ్గా అనేశావు' అని అందుకున్నాడు మళ్ళీ పక్కాయన. 'ఇందులో ఒకో కాగితం మనిషిని ముగ్గ లేయిస్తుంది. ఒకటి కుస్తీ పట్టిస్తుంది. ఇంకొ కటి సర్కస్ చేయిస్తుంది. మరొకటి ఉల్టా సీదా చేయిస్తుంది. అన్నీకలిసి మనిషి రక్తాన్ని పీల్చి పిప్పిచేస్తాయి. కండలు కరగ తీస్తాయి. రాత్రింబగళ్ళు కుర్చీకీ, బల్లకీ అంటించేస్తాయి. నెత్తిమీద వెంట్రుకలు పీకేస్తాయి. మీకు అర్థంకాదు లెండి' అనే శాడు ఆవేశంగా.

'అంతే కాబోలు;' అనుకొన్నాను. మరి మాట్లాడలేదు. గంటగంటకూ కాఫీ తాగుతూ నాలుగయ్యేటప్పటికి ఫ్లాస్కులో కాఫీ ఆఖరు చేశాడు మావాడు.

ఇక నాకక్కడ ఉండబుద్ధిక అలా పోయి వస్తానని చెప్పి యింటికి వచ్చి అరుణను తీసు కొని పార్కుకి పోయాను. అక్కడ ఓగంట గడిపినతర్వాత బజారుకి తీసుకెళ్లాను. ఆ కొట్టూ ఈకొట్టూ తిరిగివస్తుండగా మిత్రు డొకడు తారసిల్లాడు. మాటల్లో ఎనిమిదయి పోయింది. ఇంటికి వస్తుండగా మావాడూ, పక్కవాటాలో ఆయనా కనిపించారు. ఇద్దరి చేతుల్లోను ఫైల్సువున్నాయి.


'ఇంత ఆలస్యమైందేం?' అన్నాను.

'ఇంకా నయం. ఆయన కొంపమునిగి రాలేదు కనుక త్వరగా ఊడిపడ్డాం,' అన్నారు.

'సరి, సరి' అనుకొన్నాను.

ఇంటికెళ్లి భోజనాలు చేసిన తర్వాత వాడు కాగితాలు తీసి లైటుముందు కూర్చు న్నాడు. నేను మంచమెక్కాను.

రాస్తూనే ఆఫీసుగురించీ, పనిగురించీ తెగ మాట్లాడాడు. వాళ్లనాన్న కూడా రెవెన్యూ డిపార్టుమెంటులో గుమాస్తా పనిచేసి రిటై రైనవారే. సాధకబాధకాలన్నీ తెలిసిన ఆయన వెంకటేశాన్ని గుమాస్తాగా కాక కొత్త పెద్ద ఉద్యోగస్థుడిగా తయారు చెయ్యాలని విద్య చదివించారు. కాని వాడికి తప్పలేదు. 'పరీక్షలు పాసయితే పైకి రావచ్చు' అని సమాధానపడ్డారు అప్పట్లో. అందుకనే అది

నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము, వికారము, విస్మృతుడ వగైరా హరించి. బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు డబ్బి రు. 3-4-0. పోస్టేజి రు. 1-1-0.
టి. వి. ఎ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెందేవి (PO) నెల్లూరుజిల్లా.




## వెంకటేశంతో ఒకరోజు

గాను-'ఏమైనా పనులు చేసయ్యావా?' అని.

'చదవడానికి తీరికేదీ? అందుకనే కట్ట లేద'న్నాడు.

నాకావలింతలు వచ్చాయి. ఇంకా ఏమైనా మిగిలిన విషయాలు రేపు ఆదివారమే కనుక చెవి వెల్లోపల మాట్లాడుకోవచ్చని మంచాన్ని కిటికీదగ్గరగా లాగి పడుకొన్నాను.

చల్లగా గాలి వస్తోంది కాని వస్తూ వస్తూ దారిలో బురదగుంటల్లోని సౌరభాన్ని కూడా మోసుకువస్తోంది.

చెవి దగ్గరగావచ్చి దోమలు తీయగా గానం చేస్తున్నవి. అయినా నాకు నిద్ర ముంచుకొచ్చింది.

అలవాటు లేనిది అర్ధరాత్రివేళ మెలుకువ వచ్చింది. 'ఎందుకొచ్చింది చెప్మా' అనుకొనేంతలో పైనుంచి ఒక నీటిచుక్క కాలిమీద పడింది. పడిన అరనిముషంలో మళ్ళీ పడింది. లేచి కూర్చొని చేయిపెట్టి తడిమి చూశాను. జానెడుమేర బట్టలన్నీ తడిసిపోయాయి. బయట వర్షంకురుస్తోంది. లాభం లేదనుకొని మంచాన్ని కాస్త వెనక్కి జరిపాను. తీరా పడుకోనిచ్చి సరిగ్గా కడుపుమీద విడవకుండా పడ్డాయి. అసలే లాభం లేదనుకొని మళ్లా యథాస్థానానికి తీసుకువచ్చి తలకింద దిండులలో ఒకటితీసి చినుకులు పడుతున్నచోట పెట్టి పడుకొన్నాను.

"తయారు చేశానండి!—అయ్యా... అర్జంటు కాగితాలన్నీ రేపు చూసుకొంటానండి—" కలవరిస్తున్నాడు వెంకటేశం.

"పిడిల్లు బంగారంకానూ! నిద్దర్లోకూడా ఆఫీసు ఒదల్లే"దనుకుంటూ నిద్రపోయాను.

..........................

మెలుకువ వచ్చేసరికి ఎనిమిదయింది. లేచి మొహం కడుక్కుంటూ వెంకటేశమేడని అడిగాను. 'మామూలుగా ఏడున్నరకే వెళ్లా'రంది సుభద్ర.

స్నానంచేసి, కాఫీతాగి సుభద్రతో చెప్పేసి ఆఫీసుకెళ్లాను. తాసిల్దారు గదిలో ఆయన బల్లచుట్టూ గుమాస్తాలు నిలబడి వున్నారు.

"ఇవిగో! ఇవన్నీ స్పెషల్సు. ఎవరివి వాళ్లు తీసుకొని వెళ్లండి" అన్నాడాయన.

కాగితాలు తీసుకొని మావాడు బైటికి వచ్చాడు.

'నేను వెడుతున్నానురా! ఏం చెప్పమంటావ్?' అన్నాను.

'పరిస్థితులన్నీ చూశావుగా! ప్రత్యేకించి చెప్పవలసిం దేమీలే'దన్నాడు. 'సరే' అని చెప్పి బయటికి వచ్చాను. గేటుదాటి రోడ్డుమీదపడి టైమ్ చూశాను. తొమ్మిదయింది. గబగబా బస్సుస్టాండుకేసి నడిచాను. ★